రేపు రిటైర్డ్ కాలేజీ టీచర్స్ అసోసియేషన్ సమావేశం

హనుమకొండ, డిసెంబర్ 6 : తెలంగాణ రిటైర్డ్ కాలేజీ టీచర్స్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ శాఖ సర్వసభ్య సమావేశం ఆదివారం జరుగుతుందని అధ్యక్ష, కార్యదర్శులు సారంగపాణి, మల్లారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకుంటామని, సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కేయూ డిగ్రీ పరీక్షల్లో 10 మంది డిబార్

నయీంనగర్, డిసెంబర్ 6 : కాకతీయ విశ్వవిద్యాలయ పరిధిలో డిగ్రీ సెమిస్టర్ పరీక్షల్లో మొత్తం 10 మందిని మాల్ ప్రాక్టీస్ కింద బుక్ చేసి, డిబార్ చేశారు. వీరిలో ఖమ్మం జిల్లాలోని పరీక్షా కేంద్రాల్లో ఎనిమిది మంది, వరంగల్ జిల్లాలోని పరీక్షా కేంద్రాల్లో ఇద్దరు ఉన్నట్లు పరీక్షల నియంత్రణాధికారి రాజేందర్, అదనపు పరీక్షల నియంత్రణాధికారి తిరుమలాదేవి ఒక ప్రకటనలో తెలిపారు.

రైల్వే గుర్తింపు ఎన్నికల పోలింగ్

కాజీపేట, డిసెంబర్ 6 : కాజీపేట రైల్వే జంక్షన్ పరిధిలో మూడు రోజులుగా జరుగుతున్న వన్ యూనియన్, వన్ ఇండస్ట్రీ రైల్వే గుర్తింపు ఎన్నికలు శుక్రవారం ప్రశాంతంగా ముగిశాయి. మొత్తం 3,474 రైల్వే ఓటర్లు ఉండగా, ఐదు పోలింగ్ కేంద్రాల్లో 3,148 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. రైల్వే మజ్దూర్ యూనియన్, ఎంప్లాయిస్ సంఘ్, డీఎంఆర్‌కేఎస్, ఐఆర్ ఎంయూ, ఆర్ఎంయూ ట్రేడ్ యూనియన్ నేతలు ఎన్నికల్లో పాల్గొన్న ప్రతి కార్మికుడికి కృతజ్ఞతలు తెలిపారు.

నిరసన ర్యాలీని విజయవంతం చేయాలి

పరకాల, డిసెంబర్ 6 : బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా చేపట్టిన ర్యాలీని విజయవంతం చేయాలని హిందూ ధర్మ పరిరక్షణ సమితి పరకాల కన్వీనర్ పల్లాటి సతీశ్ ఒక ప్రకటనలో కోరారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు చేయడంతో పాటు హత్యలు, దోపిడీలు, దహనాలు చేయడం దారుణమన్నారు. ఈ ఘటనలను నిరసిస్తూ పరకాల పట్టణంలో హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో శనివారం ఉదయం 10.30గంటలకు అంబేద్కర్ సెంటర్‌లో ర్యాలీ ప్రారంభమవుతుందని, అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

అంబేద్కర్ భవన్ నిర్మించాలని ఎమ్మెల్యేకు వినతి

శాయంపేట, డిసెంబర్ 6 : శాయంపేటలో అంబేద్కర్ భవన్ నిర్మించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు బీఎస్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రం అందజేశారు. బీఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మారపల్లి క్రాంతి కుమార్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు మొగ్గం సుమన్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★Urgently Required Junior lecturers for Biology and Physics and male warden for Shaheen Junior college at Mulugu X Road, Hanumakonda. Contact Ph: 8374999474.

NTW-326564

SKY ASSOCIATES- WANTED

★Area collection executives, Telecallers,Experience is not required Locations: warangal, Narsampet,wardhannapeta, thorrur,parkal , mulugu,Ghanpur,-Cont 9491465729

NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్, నాగరాజు, ఎమ్మెల్సీ సారయ్య



శాయంపేట : అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

వరంగల్ : అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బల్దియా జేఏసీ నాయకులు

పోరాటయోధుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్

- ఆయన ఆశయ సాధనకు ముందుకు సాగుదాం
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్
- దాదా సాహెబ్‌కు నివాళి

హనుమకొండ, డిసెంబర్ 6 : పేదల పక్షాన పోరాడిన యోధుడు బీఆర్ అంబేద్కర్ అని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బాలసముద్రంలోని బీఆర్ఎస్ ఆఫీసులో అంబేద్కర్ చిత్రపటానికి దాస్యం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయ సాధనలో ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. పేదలకు హక్కులుకల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. తెలంగాణ ఏర్పాటుకు అంబేద్కర్ ముందు చూపే కారణమన్నారు. కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజినీకాంత్, మైనార్టీ నాయకుడు నయూమొద్దీన్, సల్వాజీ రవీందర్‌రావు, పెరుకారి శ్రీధర్‌రావు, పోలపల్లి రామ్మూర్తి, రాకేశ్‌యాదవ్, రఘు పాల్గొన్నారు.

నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే వొడితెల

భీమదేవరపల్లి : భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ముల్కనూరులో జరిగిన కార్యక్రమానికి హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్ కుమార్, జడ్పీ మాజీ చైర్మన్ మారపల్లి సుధీర్ కుమార్ హాజరయ్యారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఊరూరా నివాళి

నమస్తేతెలంగాణ నెట్‌వర్క్ : అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా బల్దియా జేఏసీ ఆధ్వర్యంలో కార్పొరేషన్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జేఏసీ అధ్యక్షుడు బొట్ల రమేశ్, టీఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బొట్ల భిక్షపతి, బల్దియా జేఏసీ నేతలు రాజారపు భాస్కర్ పాల్గొన్నారు. కాజీపేట చౌరస్తాలో బీఆర్ఎస్ అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గబ్బెట శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి 47వ డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగరావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నార్లగిరి రమేశ్ హాజరయ్యారు. బాపూజీనగర్‌లోని పోచమ్మగుడి ఆవరణలో తేజోమయి మాల కుల సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మర్యాల కృష్ణ, బండి విజయ్‌కుమార్, డీజిల్ కాలనీ చౌరస్తాలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ కార్యదర్శి పసునూరి మనోహర్, రైల్వేస్టేషన్ ఆవరణలో కురుసపల్లి రవీందర్, బన్న ప్రభాకర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. శిరుమల్ల దశరథం, పాలగుడుల శివకుమార్, తేలు సారంగపాణి, బస్వ యాదగిరి, సుంచు రఘురాం పాల్గొన్నారు. దామెర మండలంలోని ఓగులాపురం పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి ఇంజపల్లి నరేశ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కోగిల్వాయిలో పంచాయతీ కార్యదర్శి సరళ, దామెరలో డీఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తిరుపతి పాల్గొన్నారు. ఎల్కతుర్తిలో దళిత సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మేకల చేరాలు, సాతూరి రాజమౌళి, అంబాల ఆర్యరాజు, పాక రమేశ్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ కమలాపూర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఐనవోలు ఎంపీపీ పాఠశాల హెచ్ఎం మహేందర్‌రెడ్డి, కొండపర్తిలో ఎమ్మార్పీఎస్ నాయకుడు బొక్కల నారాయణ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. హనుమకొండ అంబేద్కర్ జంక్షన్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, నాగరాజు, ఎమ్మెల్సీ సారయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుడా చైర్మన్ ఇనుగాల రాంరెడ్డి, మాజీ మేయర్ స్వర్ణ, జడ్పీ మాజీ చైర్మన్ లకావత్ ధనవతి పాల్గొన్నారు. 31వ డివిజన్ న్యూశాయంపేట సర్కిల్‌లో పార్టీ కార్యాలయంలో కార్పొరేటర్ మామిండ్ల రాజు నివాళులర్పించారు. పరకాలలో పెద్ద ఆంజనేయులు, మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి నివాళులర్పించారు. ధర్మసాగర్‌లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు సోంపల్లి అన్వేశ్, రాష్ట్ర నాయకులు శ్రీనివాస్, శాంతిసాగర్ పాల్గొన్నారు. శాయంపేటలోని అంబేద్కర్ విగ్రహానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పూలమాల వేసి నివాళులర్పించారు. మండలాధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, మాజీ జడ్పీటీసీ చల్లా చక్రపాణి పాల్గొన్నారు. అలాగే అంబేద్కర్ సామాజిక సేవా సమితి అధ్యక్షుడు గజ్జి సదయ్య, బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ దామెరకొండ కొమురయ్య నివాళులర్పించారు.

హనుమకొండ : అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దాస్యం వినయ్‌భాస్కర్

భీమదేవరపల్లి: ముల్కనూరులో నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

కాజీపేట : చౌరస్తాలో అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఐనవోలు : పాఠశాలలో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఎల్కతుర్తి : అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దళిత నాయకులు

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

కాజీపేట, డిసెంబర్ 6 : రెండు నెలల క్రితం వందే భారత్ రైలు ఢీకొట్టగా, ఎంజీఎం దవాఖానలో చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి చెందిన ఘటన శుక్రవారం జరిగింది. కాజీపేట జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం.. హసన్‌పర్తి రోడ్డు –ఉప్పల్ రైల్వేస్టేషన్ మధ్య అక్టోబర్ 5న నాగపూర్ వందే భారత్ రైలు వృద్ధుడిని ఢీ కొట్టింది. తీవ్ర గాయాలు కాగా, 108 వాహనంలో ఎంజీఎం దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు దొరక లేదని, మార్చురీలో భద్రపరిచామన్నారు. సంబంధీకులు ఉంటే కాజీపేట జీఆర్పీ స్టేషన్ లేదా 9440361941 సంప్రదించాలని కోరారు.

బైక్ అదుపుతప్పి దంపతులకు గాయాలు

ఐనవోలు, డిసెంబర్ 6 : ద్విచక్రవాహనం అదుపుతప్పి భార్యాభర్తలకు గాయాలైన ఘటన మండల కేంద్రం శివారులో శుక్రవారం జరిగింది. అత్మకూరు మండలం అక్కంపేటకు చెందిన ఎరుకుల అమృతయ్య దంపతులు మండలంలోని ఒంటిమామిడిపల్లిలో జరుగుతున్న ఓ శుభకార్యానికి ద్విచక్రవాహనంపై వెళ్తున్నారు. ఈ క్రమంలో బైక్ అదుపుతప్పి కిందపడగా, వారికి తీవ్ర గాయాలయ్యాయి. దంపతులను 108 వాహన సిబ్బంది రాజు, తిరుపతి ప్రథమ చికిత్స అందించి ఎంజీఎం దవాఖానకు తరలించారు.

మడేలేశ్వర ఆలయంలో చోరీ

కమలాపూర్, డిసెంబర్ 6 : మండలంలోని శనిగరం శివారులోని మడేలేశ్వర స్వామి దేవాలయంలో చోరీ జరిగినట్లు గ్రామస్తులు శుక్రవారం తెలిపారు. ఆలయంలో గుర్తు తెలియని దుండగులు చొరబడి విగ్రహాలు ధ్వంసం చేసి బంగారు వస్తువులను ఎత్తుకెళ్లినట్లు చెప్పారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కాగా, ఎలాంటి చోరీ జరగలేదని సీఐ హరికృష్ణ తెలిపారు.

విద్యుదాఘతంతో దుక్కిటెద్దు మృతి

కమలాపూర్, డిసెంబర్ 6 : మండలంలోని వంగపల్లికి చెందిన రైతు పెనుకుల రమేశ్ దుక్కిటెద్దు ప్రమాదవశాత్తు విద్యుదాఘతంతో మృతిచెందినట్లు గ్రామస్తులు శుక్రవారం తెలిపారు. రమేశ్ తన ఎద్దును వ్యవసాయ బావి వద్ద మేపేందుకు తీసుకెళ్లాడు. బావి పక్కన పచ్చిగడ్డి మేస్తుండగా కరెంటు తీగ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. దాని విలువ రూ.80వేలు ఉంటుందని తెలిపారు.

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా కో కన్వీనర్‌గా గణేశ్

శాయంపేట, డిసెంబర్ 6 : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా కో కన్వీనర్‌గా శాయంపేటకు చెందిన పొడిశెట్టి గణేశ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఫోరం రాష్ట్ర కమిటీ చైర్మన్ చీమ శ్రీనివాస్ శుక్రవారం నియామక పత్రం అందజేశారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి గణేశ్ కృతజ్ఞతలు తెలిపారు.

చిన్నారులతో నిర్వాహకులు

క్రీడలతో మానసికోల్లాసం

హనుమకొండ, డిసెంబర్ 6 : ప్రత్యేక అవసరాలు కల్గిన దివ్యాంగులను క్రీడల్లో పోత్సహిస్తే వారిలో మానసికోల్లాసం, సృజనాత్మకత పెంపొందే అవకాశం ఉంటుందని స్పెషల్ ఒలింపిక్ భారత్ తెలంగాణ సభ్యుడు రాజశేఖర్ అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల వారోత్సవాల్లో భాగంగా మల్లికాంబ మనోవికాస కేంద్రంలో శుక్రవారం దివ్యాంగులు, విలియం కేరీ స్కూల్ చిన్నారులకు 100 మీటర్ల రన్నింగ్, షాట్‌పుట్, సాఫ్ట్‌బాల్ ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కేంద్రం నిర్వాహకులు రామాలీల, ప్రొఫెసర్ పద్మ, కల్యాణ్ పాల్గొన్నారు.

హరీశ్‌రావు, కౌశిక్‌రెడ్డి అరెస్ట్ దారుణం

హసన్‌పర్తి : మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిని అరెస్ట్ చేయడం ప్రభుత్వ వైఫల్యమని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బండి రజినీకుమార్ అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ 66వ డివిజన్ అధ్యక్షుడు పాపిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రశ్నించే గొంతును నొక్కుతూ ప్రజలను మభ్యపెడుతున్న ప్రభుత్వాన్ని ఎండగట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని చెప్పారు. వచ్చే రోజుల్లో కేసీఆర్ ప్రభుత్వం వస్తుందని జోస్యం చెప్పారు. కార్యక్రమంలో ఆత్మ మాజీ చైర్మన్ కుందుకూరి చంద్రమోహన్, యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్, బోడ యుగేంధర్, శ్రావణ్, చాతల్ల వేణుగోపాల్, నల్ల కిరణ్ పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

రేవంత్‌రెడ్డి ఏడాది పాలనలో అన్నీ మోసాలే..

- 6 గ్యారెంటీలు.. 66 అబద్ధాలు
- కాంగ్రెస్ పాలనపై బీజేపీ చార్జిషీట్ విడుదల

వరంగల్, డిసెంబర్ 6 : అబద్ధపు ఆరు గ్యారెంటీలు, 66 మోసాలతో సీఎం రేవంత్‌రెడ్డి ఏడాది పాలన పూర్తి చేశారని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అన్నారు. శుక్రవారం హంటర్ రోడ్డులోని వేద బ్యాంకెట్ హాల్‌లో కాంగ్రెస్ ఏడాది పాలనపై చార్జిషీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందు ఎండగడుతామన్నారు. వరంగల్‌లో రైతు డిక్లరేషన్ ప్రకటించిన కాంగ్రెస్ రైతులకు మొండి చెయ్యి చూపిందని విమర్శించారు. గత ప్రభుత్వంలో నిర్మించిన కాళోజీ కళాక్షేత్రం, స్మార్ట్ సిటీ నిధులతో మంజూరైన నయీంనగర్ బ్రిడ్జిని ప్రారంభించిన కాంగ్రెస్ నేతలు తాము చేసినట్లు జబ్బులు చరుచుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కొత్త ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న ఆశలను నీరుగార్చరన్నారు. ఏడాది కాలంలో టెక్స్‌టైల్ పార్కులో ఒక్క కొత్త పరిశ్రమ తీసుకురాకపోవడం ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనమన్నారు. ఏడాదిలో ఏదీ సాధించలేని కాంగ్రెస్ సర్కారు విజయోత్సవాలు జరుపుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ మార్తినేని ధర్మారావు, రాష్ట్ర నాయకులు డాక్టర్ కాళీప్రసాద్, రావుల కిషన్, గుజ్జ సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శులు కోలను సంతోష్‌రెడ్డి, ఆర్‌పీ జయంతిలాల్ పాల్గొన్నారు.



చార్జిషీట్ విడుదల చేస్తున్న బీజేపీ నాయకులు

భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే నాగరాజు

రాజరాజేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి భూమిపూజ

హసన్‌పర్తి, డిసెంబర్ 6 : మండలంలోని అనంతసాగర్ గ్రామంలో రాజరాజేశ్వరస్వామి నూతన ఆలయ నిర్మాణానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శుక్రవారం భూమి పూజ చేశారు. అలాగే, రూ.30 లక్షలతో ముచ్చర్లలో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులను శంకుస్థాపన చేశారు. నియోజవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యమన్నారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ లకావత్ ధన్వంతి, కార్పొరేటర్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

వడ్డేపల్లి జంక్షనలో బారికేడ్లు పెట్టారు..

'నమస్తే' కథనానికి పోలీసుల స్పందన

నయీంనగర్, డిసెంబర్ 6 : వడ్డేపల్లి జంక్షన్‌లో ప్రజల ఇబ్బందులపై 'నమస్తే తెలంగాణ' దిన పత్రికలో 'నిత్యం ట్రాఫిక్ జాం.. వాహనదారులకు నరకం' అనే శీర్షికతో వార్త ప్రచురితం చేసిన విషయం తెలిసిందే. దీనికి స్పందించిన ట్రాఫిక్ పోలీసులు ఎటు వైపు వాహనాలు అటే వెళ్లే విధంగా పెద్ద ఎత్తున బారికేడ్లను ఏర్పాటు చేశారు. దీంతో వాహనదారులకు కొంత ఊరట లభించింది.

ట్రాక్టర్ల అడ్డా తొలగింపు ఎప్పుడో?

అస్సలు ఇసుక ట్రాక్టర్ల అడ్డాతోనే ఎక్కువగా ట్రాఫిక్ జాం అవుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. రోడ్డుపై బారికేడ్లు పెట్టి, అడ్డాపై ఉన్న ట్రాక్టర్లను మాత్రం పట్టించుకోకపోవడం ఏంటని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వడ్డేపల్లి జంక్షన్‌లో పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లు

జంక్షనలో ఉన్న ఇసుక ట్రాక్టర్

ర్యాలీని ప్రారంభిస్తున్న సీపీ అంబర్ కిశోర్‌ఝా

అవినీతి రహిత సమాజం కోసం కృషి చేద్దాం : సీపీ

సుబేదారి, డిసెంబర్ 5 : అవినీతి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా పిలునిచ్చారు. అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 3వ తేదీ నుంచి 9వ తేదీ వరకు నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం హనుమకొండ జూనియర్ కళాశాల నుంచి చౌరస్తా వరకు నిర్వహించిన ర్యాలీని సీపీ ప్రారంభించారు. కార్యక్రమంలో డీసీపీ షేక్ సలీమా, ఏసీబీ డీఎస్పీ సాంబయ్య, ఇన్‌స్పెక్టర్ సట్ల రాజు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే నాయిని, మేయర్ సుధారాణి

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

హనుమకొండ, డిసెంబర్ 6 : నగరంలోని 60వ డివిజన్ వడ్డేపల్లిలో శుక్రవారం దాదాపు రూ. 6.43 కోట్లతో చేపట్టిన నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనం, అంతర్గత రోడ్లు, సైడ్ కాల్వల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మేయర్ గుండు సుధారాణితో కలిసి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్, ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, ఈఈ సంతోష్‌బాబు, డీఈ శ్రీకాంత్ పాల్గొన్నారు. అలాగే శనివారం ఆర్ట్స్ కాలేజ్ ఆడిటోరియం ప్రాంగణంలో నిర్వహించనున్న ప్రజా విజయోత్సవ ఏర్పాట్లను ఎమ్మెల్యే నాయిని పరిశీలించారు.

చెక్కును అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

బీఆర్ఎస్ బీమా చెక్కు అందజేత

భీమదేవరపల్లి, డిసెంబర్ 6 : మండలంలోని వంగర గ్రామంలో ఇటీవల బీఆర్ఎస్ కార్యకర్త భూనాద్రి లక్ష్మి మరణించగా ఆమె కుటుంబ సభ్యులకు శుక్రవారం హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ బీఆర్ఎస్ బీమా చెక్కు అందజేశారు. జడ్పీ మాజీ చైర్మన్ సుధీర్‌కుమార్, నాయకులు మండల సురేందర్, నవాబ్ పాషా, సల్పాల తిరుపతి, మార్పాటి మహేందర్‌రెడ్డి, మాడుగుల అశోక్, కండె సుధాకర్, సంజీవ్, రాములు, చక్రపాణి, సమ్మయ్య పాల్గొన్నారు.

సఖీ సెంటర్‌ను సందర్శించిన మహిళా కమ్యూనిటీ ఆర్గనైజర్లు

మహిళలపై హింస నిర్మూలనకు కృషి చేయాలి

వరంగల్, డిసెంబర్ 6 : సమాజంలో రోజు రోజుకూ పెరుగుతున్న మహిళలపై హింస నిర్మూలనకు సంఘటితంగా కృషి చేయాలని సఖీ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ శ్రీలత అన్నారు. శుక్రవారం సర్వోదయ యూత్ అర్గనైజేషన్ ఆధ్వర్యంలో గీసుకొండ మండలానికి చెందిన 10 గ్రామాల కమ్యూనిటీ మహిళా లీడర్లు సఖీ కేంద్రాన్ని విజిట్ చేశారు. మహిళా భద్రత, రక్షణ కోసం పని చేస్తున్న సఖీ సెంటర్ ఆవశ్యకతపై వారికి వివరించారు. కార్యక్రమంలో సఖీ స్టాఫ్ లాయర్ శోభారాణి, కౌన్సిలర్ నూర్జాహాన్, స్వప్న, తిరుమల, సర్వోదయ ప్రతినిధులు ఇందిర, రవీందర్, అక్తర్, వాణి పాల్గొన్నారు.

విద్యార్థులకు సూచనలు ఇస్తున్న ఇన్‌స్పెక్టర్ వెంకన్న

బాలల అక్రమ రవాణాపై అప్రమత్తంగా ఉండాలి

వేలేరు, డిసెంబర్ 6 : బాలల అక్రమ రవాణాపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (ఎన్ హెచ్‌టీయూ) ఇన్‌స్పెక్టర్ వెంకన్న అన్నారు. శుక్రవారం వేలేరులోని సెయింట్ ఫ్రాన్సిస్ పాఠశాలలో సేవ వెల్ఫేర్ సొసైటీ వరంగల్ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. సీడబ్ల్యూసీ మాజీ చైర్‌పర్సన్ అనితారెడ్డి పాల్గొన్నారు.

దివ్యాంగులను సత్కరిస్తున్న ఎంఈవో చంద్రమౌళి

దివ్యాంగులను ప్రోత్సహించాలి

వేలేరు, డిసెంబర్ 6 : ప్రత్యేక అవసరాలు గల పిల్లలను ప్రోత్సహించాలని ఎంఈవో మొగిలిచర్ల చంద్రమౌళి అన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం వేలేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో దివ్యాంగ విద్యార్థులకు ఆటలు, పాటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం రాజన్న, టీజీఆర్ఎస్ ప్రిన్సిపాల్ రౌతు అజయ్‌కుమార్ పాల్గొన్నారు.